నేడు ఆలయాల్లో ప్రత్యేక పూజలు

జనగామ చౌరస్తా/స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 21 : అయోధ్యలో బాల రాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని పురస్కరించుకుని జిల్లాలోని శ్రీరాముడు, హనుమాన్ ఆలయాల్లో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. జనగామ మూల బావి సీతారామచంద్ర స్వామి ఆలయం, వైశ్య భవన్‌లోని శ్రీ కన్యకాపరమేశ్వరి ఆలయం, వీవర్స్ కాలనీ భక్తమార్కండేయ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆలయ పూజారులు మోహనకృష్ణ భార్గవ, నిర్వాహకులు జైన రమేశ్, ఎనగందుల కృష్ణ మాట్లాడారు. భక్తులకు అన్నదానం చేసేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు. మరోవైపు స్టేషన్‌ఘన్‌పూర్ మండలం కొత్తపల్లిలోని ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం మహా అన్నదానం నిర్వహించనున్నారు. తాటికొండలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో అర్చకులు జీడికంటి వరుణాచార్యులు పూజలు చేస్తారు. మహా పూర్ణాహుతిలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సర్పంచ్ చల్లా ఉమాసుధీర్‌రెడ్డి కోరారు.

కొన్నెలో దుర్గామాతకు పూజలు

బచ్చన్నపేట, జనవరి 21 : మండలంలోని కొన్నె గ్రామంలో దుర్గామాత ఉత్సవాలు వైభవంగా జరిగాయి. అమ్మవారి ఆలయాన్ని ఆదివారం డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. కొబ్బరికాయలు కొట్టి అందరినీ చల్లంగ చూడు తల్లీ అని దుర్గామాతను వేడుకున్నారు. పాడిపంటలు సమృద్ధిగా పండేలా, రైతులంతా సంతోషంగా ఉండేలా దీవించు తల్లీ అని పూజలు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

మైనార్టీ గురుకులంలో ప్రవేశాలకు ఆహ్వానం

మాధవీలత

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 21 : మండలంలోని నమిలిగొండ మైనార్టీ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో 2024-2025 విద్యా సంవత్సరానికిగాను ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎన్ మాధవీలత తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆమె వివరాలు వెల్లడించారు. ఐదో తరగతిలో మైనార్టీలకు ఫస్ట్ కమ్ ఫస్ట్ బేసిస్, నాన్ మైనార్టీల కోసం లక్కీడిప్ ద్వారా ప్రవేశాలు కల్పిస్తామన్నారు. 6,7,8 తరగతుల్లో మైనార్టీల బ్యాక్‌లాగ్ ఖాళీలకు ఫస్ట్ బేసిస్ ద్వారా ప్రవేశాలు కల్పించనున్నట్లు మాధవీలత తెలిపారు. ఇంటర్ ఎంపీసీ, బైపీసీ గ్రూపుల్లో పదో తరగతి జీపీఏ మెరిట్ ఆధారంగా ప్రవేశాలు ఉంటాయన్నారు. మైనార్టీలకు 75శాతం, నాన్ మైనార్టీలకు 25శాతం సీట్లు కేటాయించామన్నారు. ప్రవేశాల కోసం ఈ నెల 20 నుంచి www. tmries.telanganagov.in ద్వారా వచ్చే నెల 6వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

రాజ్‌కుమార్‌కు అవార్డు అందిస్తున్న నల్లా రాధాకృష్ణ

ఉత్తమ సేవలకు చిల్పూరు సర్పంచ్‌కు అవార్డు

చిల్పూరు, జనవరి 21 : గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టడంతోపాటు ప్రజలకు మెరుగైన సేవలందిస్తున్నందుకు మండల కేంద్రానికి చెందిన సర్పంచ్ ఉద్దెమారి రాజ్‌కుమార్‌కు బహుజన సాహిత్య అకాడమి సంస్థ అవార్డును అందించింది. ఈ మేరకు ఆదివారం హైదరాబాద్‌లోని సంస్థ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ పురస్కారాన్ని అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజల అభ్యున్నతి కోసం సాహిత్య అకాడమీ కృషి చేస్తున్నదన్నారు. ఉద్యమకారులు, సంఘ సేవకులు, కవులు, రచయితలు, స్వచ్ఛంద సంస్థలకు ప్రతి ఏటా అవార్డులు అందిస్తున్నట్లు రాధాకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు ఎం గౌతమ్, కోఆర్డినేటర్ హెచ్ విష్ణు, కార్యదర్శి కనుకుంట్ల విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

ఆర్టీసీ గరుడ బస్సు ఢీకొని యువకుడి మృతి

రఘునాథపల్లి, జనవరి 21: ఆర్టీసీ గరుడ బస్సు ఢీకొని గుర్తు తెలియని యువకుడు మృతి చెందిన ఘటన మండల కేంద్రంలోని హైదరాబాద్-భూపాలపట్నం హైవేపై ఆదివారం రాత్రి జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గుర్తు తెలియని యువకుడు మండల కేంద్రంలోని హైవేలో సర్వీస్ రోడ్డు నుంచి పై ఓవర్ ఎక్కి దాటుతుండగా హైదరాబాద్ నుంచి వరంగల్‌కు వెళ్తున్న ఆర్టీసీ గరుడ బస్సు ఢీకొంది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన యువకుడు అక్కడిక్కడే మృతి చెందాడు. ఘటనా స్థలిని పోలీసులు పరిశీలించారు. మృతుడు సింగరాజుపల్లి నుంచి జనగామకు ఆర్టీసీ బస్సులో వచ్చిన టిక్కెట్ ఉన్నట్లు గుర్తించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫార్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-323107

KUDA PLOTS FOR SALE
★Hanumakonda సిటికి అతి దగ్గరలో తక్షణమే నిర్మాణం చేపట్టే KUDA Plots అమ్మబడును. వెంటనే సంప్ర: T. రవి, సెల్: 9533398666
NTW-5684

PLOT FOR SALE
★బీబీ నగర్ AIIMS హాస్పిటల్ దగ్గర్లో HMDA Open Plots తక్కువ ధరలో కలవు. RERA అప్రూవ్డ్ & Bank లోన్ 60% కలదు. సంప్ర: 6309771255
NT-320381

WANTED
★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-319418

EDUCATION
★Admissions: రెగ్యులర్ & డిస్టెన్స్; డిగ్రీ, PG, B.Tech, M.Tech, D-Pharma, B.Pharma, B.Sc. (Agri.), B.Sc. (Nursing), B.Ed, B.Ped, MBA, MCA. Eligible for all Jobs. Ph: 8866977112, 339.
NT-319803

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

గద్దెల ప్రాంగణంలో భక్తుల సందడి

మేడారం జనమయం..

- తల్లుల దర్శనానికి పెరుగుతున్న భక్తుల తాకిడి
- రద్దీగా మారుతున్న జాతర పరిసరాలు

తాడ్వాయి, జనవరి 21 : సమ్మక్క-సారలమ్మ దర్శనానికి భక్తుల సంఖ్య రోజు రోజుకూ పెరుగుతున్నది. మహా జాతరకు మరికొద్ది రోజుల సమయమే ఉండడంతో ముందస్తుగా మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఆదివారం ఒక్క రోజే సుమారు లక్ష మందికి పైగా తరలివచ్చినట్లు దేవాదాయశాఖ అధికారులు వెల్లడించారు. జంపన్నవాగులో పుణ్యస్నానాలు చేసి గద్దెల వద్దకు చేరుకుని మొక్కులు చెల్లించుకున్నారు. తెలంగాణతో పాటు పలు రాష్ట్రాలకు చెందిన భక్తులు తల్లులను దర్శించుకున్నారు. జాతర పరిసరాల్లో ఎటు నాలుగు కిలోమీటర్ల దూరం వరకు భక్తులు విడిది చేశారు. భక్తుల వాహనాలతో మేడారం రద్దీగా మారింది.

అమ్మవార్ల దర్శనానికి వేలాది మంది భక్తులు తరలిరావడంతో పోలీసులు వాహనాలను మళ్లించారు. భక్తులకు దర్శనంలో ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకున్నారు. జంపన్నవాగు దాటిన అనంతరం హరితహోటల్ దగ్గర వరకు వాహనాలను అనుమతిస్తూ పార్కింగ్ ప్రదేశాలకు వాహనాలను మళ్లిస్తున్నారు. అక్కడి నుంచి కాలినడకను భక్తులు అమ్మవార్ల దర్శనానికి వెళుతున్నారు. వాహనాలను గద్దెల వరకు అనుమతిస్తే ట్రాఫిక్ జామ్ సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉండటంతో పోలీసులు వాహనాలను హరిత హోటల్ ముందున్న పార్కింగ్‌తో పాటు గద్దెల వెనకాల మ్యూజియం వద్ద ఏర్పాటు చేసిన పార్కింగ్‌కు తరలిస్తున్నారు. మధ్యాహ్న సమయంలో వాహనాల సంఖ్య పెరగడంతో సుమారు అరగంట పాటు ట్రాఫిక్ జామ్ ఏర్పడడంతో పోలీసులు ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

వాహనాల మళ్లింపు

ఎత్తు బంగారం కోసం చిన్నారికి తులాభారం

గడ్డివాము దహనం

చిల్పూరు, జనవరి 21 : మండలంలోని లింగంపల్లిలో మోతె శ్రీనివాస్‌కు చెందిన గడ్డివామును గుర్తు తెలియని వ్యక్తులు దహనం చేశారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీనివాస్ వ్యవసాయ బావి వద్ద ఐదెకరాల్లో సాగు చేసిన వరి పంటకు చెందిన గడ్డిని వాముగా పేర్చారు. ఆదివారం గుర్తు తెలియని వ్యక్తులు గడ్డివాముపై పెట్రోల్ చల్లి దగ్ధం చేశారని, దీంతో రూ.2లక్షల నష్టం జరిగిందని శ్రీనివాస్ ఆవేదన చెందాడు. దుండగులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

రాష్ట్రపతితో తేనీటి విందుకు నెల్లుట్ల సర్పంచ్

- ఆహ్వానం అందుకున్న స్వరూపారాణి దంపతులు
- గణతంత్ర వేడుకలకు ఢిల్లీకి పిలుపు

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నుంచి నాటి మంత్రి ఎర్రబెల్లితో కలిసి పురస్కారం స్వీకరిస్తున్న సర్పంచ్ స్వరూపారాణి(ఫైల్)

లింగాలఘనపురం, జనవరి 21 : గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ నెల 26న ఢిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగే వేడుకలకు జనగామ జిల్లా లింగాలఘనపురం మండలం నెల్లుట్ల బీఆర్ఎస్ సర్పంచ్ చిట్ల స్వరూపారాణి, భర్త భూపాల్‌రెడ్డి దంపతులకు ఆహ్వానం అందినట్లు సర్పంచ్ స్వరూపారాణి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి నివాసంలో జరిగే (ఎట్ హోం) తేనీటి విందుకు ఆహ్వానం అందినట్లు సర్పంచ్ తెలిపారు. గ్రామంలో జలవనరుల అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించినందుకు గాను గత ఏడాది ఏప్రిల్ 17న రాష్ట్రపతి చేతుల మీదుగా జాతీయ స్థాయి అవార్డును నాటి పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సమక్షంలో తీసుకున్నారు. వివిధ విభాగాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 46జాతీయ అవార్డుల్లో జల వనరుల అభివృద్ధిపై జాతీయ స్థాయి అవార్డు తీసుకున్నారు. కాగా ఈ నెల 26న రాష్ట్రపతితో కలిసి తేనీటి విందుకు ఆహ్వానం అందడం సంతోషంగా ఉందని, ఈ విషయం తెలిసిన గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, అధికారులు అభినందిస్తుండడం ఆనందంగా ఉందని సర్పంచ్ స్వరూపారాణి అన్నారు.

స్వరూపారాణి, భూపాల్‌రెడ్డి

పాలకుర్తిలో ఓటరు నమోదు కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న అదనపు కలెక్టర్ సుభాషిణీ

స్టేషన్‌ఘన్‌పూర్ : చాగల్లులో ఓటరు నమోదును తెలుసుకుంటున్న ఆర్డీవో రామ్మూర్తి

ఓటరు నమోదును వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య
- ఓటరు నమోదు కేంద్రాల పరిశీలన

జనగామలో ఓటరు నమోదు కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ శివలింగయ్య, పక్కన అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్

జనగామ చౌరస్తా, జనవరి 21 :త్వరలో జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి, పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో నూతన ఓటరు నమోదు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య అన్నారు. ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ ఏబీవీ ఉన్నత పాఠశాలతో పాటు వడ్లకొండ జడ్పీ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పర్మర్ పింకేశ్ కుమార్‌తో కలిసి కలెక్టర్ శివలింగయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 2024 జనవరి 1వ తేదీ నాటికి 18 ఏళ్లు నిండిన యువకులు నూతన ఓటరుగా జాబితాలో పేరు నమోదు చేసుకునేలా కృషి చేయాలని కోరారు. కొత్తగా ఓటు నమోదు కోసం ఫారం-6 ఉపయోగించాలని సంబంధిత బీఎల్వోలకు సూచించారు. ఓటరు జాబితాలో నకిలీవి ఉంటేల గుర్తించి తొలగించాలని ఆదేశించారు. ఆర్డీవో మురళీకృష్ణ, తహసీల్దార్ వెంకన్న పాల్గొన్నారు.

173 మంది నూతన ఓటర్లుగా నమోదు ఆర్డీవో వాసం రామ్మూర్తి

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 21 : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 18ఏళ్ల యువతీయువకుల వివరాలు తెలుసుకుని ఓటరు నమోదు చేస్తున్నామని స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవో వాసం రామ్మూర్తి తెలిపారు. ఈ నెల 20, 21 తేదీల్లో ఓటరు నమోదు, సవరణ, అభ్యంతరాల కోసం రెండు రోజుల పాటు బూత్ లెవెల్ అధికారులు, పోలింగ్ కేంద్రాల్లో స్పెషల్ డ్రైవ్ చేపట్టారని వివరించారు. ఆదివారం మండలంలోని చాగల్లులో ఓటరు నమోదు కార్యక్రమాన్ని పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండలంలో కొత్తగా 173మంది ఓటు నమోదు చేసుకోగా, 92ఓట్లను తొలగించామని తెలిపారు. 127మంది తమ ఓటులో మార్పులు చేసుకున్నట్లు ఆయన చెప్పారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి : ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ సుభాషిణీ అన్నారు. ఆదివారం మండల కేంద్రంతోపాటు తొర్రూరులోని ఓటరు నమోదు కేంద్రాలను పరిశీలించారు. కొత్తగా ఓటరు నమోదు కార్యక్రమాన్ని పరిశీలించి బీఎల్‌వోలతో మాట్లాడారు. 18ఏళ్లు నిండిన యువతీయువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని అన్నారు. ఎన్నికల సంఘం కల్పిస్తున్న అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాల ని ఆమె కోరారు. అనంతరం ఫారం-6కు సంబంధించి కొత్త ఓటర్ల నమోదుపై అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేశం పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఓటరు నమోదు

బచ్చన్నపేట : మండలంలోని అన్ని గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల్లో ఆదివారం ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ విశాలాక్షి ఆదేశాల మేరకు ఆయా గ్రామాల బీఎల్‌వోలు కేంద్రాల్లో అందుబాటులో ఉండి ఫారం-6ను స్వీకరించారు.

18ఏండ్లు నిండిన ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునే అవకాశాన్ని ఎన్నికల కమిషన్ కల్పించింది. దీంతో బీఎల్‌వోల ఆధ్వర్యంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు పోలింగ్ స్టేషన్లలో ఓటరు నమోదు చేపట్టారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

నేడు పట్టభద్రులకు ఓటరు నమోదు శిబిరం

జనగామ చౌరస్తా, జనవరి 21 : వచ్చే శాసన మండలి ఎన్నికల్లో భాగంగా జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లాలోని పట్టభద్రులకు ఉచిత ఓటరు నమోదు శిబిరం ఏర్పాటు నిర్వహిస్తున్నట్లు జేఏసీ కన్వీనర్ మంగళంపల్లి రాజు తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అర్హులైన పట్టభద్రులు తమ డిగ్రీ, ఇంటర్, ఎస్సెస్సీ ఒరిజినల్, జిరాక్స్ కాపీలతో పాటు ఆధార్ కార్డు, పాస్ ఫొటోలతో స్థానిక జేఏసీ కార్యాలయానికి చేరుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు సెల్ నంబర్ 8555828081లో సంప్రదించాలన్నారు.

పాలకుర్తిలో ఇంటింటికీ జైశ్రీరామ్ జెండాల పంపిణీ

ఇంటింటికీ జైశ్రీరామ్ జెండాల పంపిణీ

పాలకుర్తి, జనవరి 21: అయోధ్యలో బాల రాముడి ప్రాణప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆదివారం మండల కేంద్రంలో రామ భక్తులు ఇంటింటికీ జైరామ్ జెండాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయోధ్యలో దశరథుడి కుమారుడు శ్రీరాముడి ప్రాణప్రతిష్ఠ సందర్భంగా పాటిమీద ఆంజనేయస్వామి ఆలయం నుంచి ప్రధాన చౌరస్తా, సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో మహా అన్నదానం కార్యక్రమం ఉంటుందన్నారు.

'సైబర్ మోసగాళ్లపై అప్రమత్తంగా ఉండాలి'

స్టేషన్ ఘన్‌పూర్, జనవరి 21 : సైబర్ మోసగాళ్లపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్టేషన్‌ఘన్‌పూర్ సీఐ సట్ల రాజు కోరారు. సోమవారం అయోధ్యలో బాలరాముడి ప్రాణప్రతిష్ఠ సందర్భంగా లైవ్ ప్రోగ్రామ్ పేరిట గుర్తు తెలియని వ్యక్తులు షేర్ చేసే లింకులను ఓపెన్ చేసి ఇబ్బందులకు గురికావొద్దని సూచించారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అయోధ్యలో వేడుకలపై గుర్తు తెలియని వ్యక్తులు ప్రత్యక్ష ప్రసారం పేరిట సోషల్ మీడియాలో లింకులు పంపుతారని, వాటిని ఓపెన్ చేస్తే బ్యాంకు అకౌంట్ల నుంచి డబ్బులతోపాటు వ్యక్తిగత సమాచారం చోరీ చేస్తారని సీఐ పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రధాన న్యూస్ చానల్స్, యూట్యూబ్‌లో మాత్రమే వీక్షించాలని ఆయన కోరారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న డీసీపీ బారి

ఉత్సాహంగా ఎస్సైల క్రికెట్ పోటీలు

చిల్పూరు, జనవరి 21 : వరంగల్, హైదరాబాద్ నగరాలకు చెందిన 2009బ్యాచ్ ఎస్సైలు మండలంలోని వంగాలపల్లిలో ఆదివారం ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు. అనంతరం విజేతలకు ముఖ్యఅతిథిగా హాజరైన సెంట్రల్ జోన్ డీసీపీ బారి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ఎస్సైలు మాట్లాడుతూ విధి నిర్వహణతోపాటు క్రీడల్లో భాగస్వాములు అవుతున్నామని తెలిపారు. క్రీడలు వ్యాయామంగానే కాకుండా ఆర్యోగంగా ఉండేందుకు దోహదపడుతాయన్నారు. క్రికెట్ పోటీల్లో హైదరాబాద్ టీమ్‌కు ప్రథమ బహుమతి, వరంగల్ టీమ్‌కు ద్వితీయ బహుమతి అందజేశారు.

కార్యక్రమంలో వరంగల్ మట్టేవాడ సీఐ వెంకటేశ్వర్లు, జనగామ రూరల్ సీఐ ఎడ్డవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, స్టేషన్‌ఘన్‌పూర్ సీఐ సట్ల రాజు, ఉమ్మడి వరంగల్, హైదరాబాద్ జిల్లాలకు చెందిన పలువురు సీఐలు పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనే లక్ష్యం

- కేంద్ర విద్యుత్‌శాఖ మంత్రి ఆర్కే సింగ్
- పెంబర్తిలో 'వికసిత్ భారత్ సంకల్ప యాత్ర'

బ్యాంకు రుణాల చెక్కును అందజేస్తున్న కేంద్ర మంత్రి ఆర్కే సింగ్

జనగామ రూరల్, జనవరి 21 : దేశంలో పేదరిక నిర్మూలనే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని కేంద్ర విద్యుత్‌శాఖ మంత్రి రాజ్‌కుమార్(ఆర్కే) సింగ్ అన్నారు. ఆదివారం పెంబర్తిలో సర్పంచ్ అంబాల ఆంజనేయులు అధ్యక్షతన నిర్వహించిన 'వికసిత్ భారత్ సంకల్ప యాత్ర' కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య కేంద్ర మంత్రికి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సమావేశంలో కేంద్ర మంత్రి ఆర్కే సింగ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్లడానికే 'వికసిత్ భారత్ సంకల్ప యాత్ర' చేపట్టినట్లు సూచించారు. అట్టడుగు వర్గాల కోసం కేంద్ర ప్రభుత్వం 3కోట్ల ఇళ్లను నిర్మించిందన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకంలో అర్హులైన వారికి చికిత్స నిమిత్తం రూ.5లక్షల వరకు ఖర్చు చేస్తుందని పేర్కొన్నారు. పీఎం ముద్ర యోజన పథకంలో ఉపాధి కల్పించేందుకు రుణాలు ఇస్తున్నట్లు తెలిపారు. పీఎం స్వనిధి యోజన కింద చిరు వ్యాపారులకు, స్టాండప్ ఇండియా ద్వారా ప్రతి మహిళకు రుణాలు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. అనంతరం యూనియన్ బ్యాంకు ఆధ్వర్యంలో స్వయం సహాయక బృందాల లబ్ధిదారులకు రూ.3 కోట్ల రుణాల చెక్కులను ఆయన అందజేశారు. ఎస్‌బీఐ ద్వారా మహాలక్ష్మి అండ్ దివ్య జ్యోతి సమాఖ్య లబ్ధిదారులకు రూ.2 కోట్ల 50 లక్షల చెక్కును పంపిణీ చేశారు. ముద్ర రుణం కింద రూ.40 లక్షల చెక్కుతోపాటు ఉజ్వల పథకం కింద లబ్ధిదారులకు గ్యాస్ కనెక్షన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పర్మర్ పింకేశ్ కుమార్, జిల్లా ప్రభరి ఆర్కే జీనా, యూబీఐ డీజీఎం సత్యనారాయణ, ఏజీఎం శ్రీనివాస్, బీఆర్ నాయుడు, బీఎం చంద్రశేఖర్, కేంద్ర సమాచార అధికారి శ్రీధర్ సూరునేని, ఎన్‌వైకే అధికారి అన్వేష్ చింతల తదితరులు పాల్గొన్నారు.